మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# అమలు కాని హామీలతో అధికారంలోకి..

## మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ ఆరోపణ

**మహబూబ్‌నగర్, జూన్ 1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక దినోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసారని అన్నారు. తెలంగాణ సంప్రదాయాలను వచ్చే తరలకు తెలియజేయాలనీ కోరారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారు అందరూ కలిసి ఉండటం సంతోషమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ జనరల్ అఫ్ ఇండియా రమేష్ బాబు, పద్మశ్రీ అవార్డు గ్రహీత విటాల చార్య, సెనటర్ షాన్ స్టిల్, జార్జియ ప్రతినిధి జోన్స్, కార్టర్, ప్రొటెమ్ మేయర్ దిలీప్ తుంకి, కౌన్సిల్ మెంబర్ బోబ్ ఎర్రమిల్లి, జాన్స్ క్రీక్ సిటీ పోలీస్ చీఫ్ మార్క్ మిచెల్ తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక దినోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



**నారాయణపేట,జూన్ 1 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం 26వ తేదీన రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# ప్రధాని మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు

## ఎఫ్‌సిఐ కన్సల్టెంట్‌గా నియామకంపై డీకే అరుణ హర్షం

**మహబూబ్‌గర్ బ్యూరో, జూన్ 1 ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఎఫ్‌సిఐ కన్సల్టెటివ్ కమిటీ చైర్మెన్లను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా ఎఫ్‌సిఐ కన్సల్టెటివ్ కమిటీ తెలంగాణ చైర్ పర్సన్‌గా ఎంపీ డీకే అరుణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కేంద్రం ప్రభుత్వం, పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఆహార, ఇతర పంటల ఉత్పత్తులు, ధాన్యం సేకరణ, ఇబ్బందులు, ఆహార అమ్మకాల్లో నాణ్యత వంటి పలు అంశాలపై ఈ కమిటీ అధ్యయనం చేయనున్నది. ఎఫ్‌సిఐ కన్సల్టెటివ్ కమిటీ తెలంగాణ చైర్పర్సన్ గా తనను నియమించడంపై ఎంపీ డీకే అరుణ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన కేంద్రం ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా త్వరలో ఎఫ్‌సిఐ కన్సల్టెటివ్ కమిటీ తెలంగాణ ఛైర్పర్సన్‌గా అధికారికంగా డీకే అరుణ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎఫ్‌సిఐ కన్సల్టెంట్‌గా ఎంపీడీ కర్ణ నియామకంపై మహిళా మోర్చా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌గర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి మహిళా మోర్చా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జూన్ 1 ప్రభాతవార్త :** ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# 18మందికి ఉత్తమ పతకాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్1, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా లోని 18 మంది (1 ఉత్తమ సేవా పతకం,ఈఈ17 సేవా పతకాలు) పోలీసు అధికారులు, సిబ్బందికి పోలీసు సేవా పతకాలు లభించాయి. నేడు "తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం" సందర్భంగా, పోలీసు అధికారులు, సిబ్బందికి వివిధ రకాల పోలీసు పతకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా మహబూబ్నగర్ జిల్లాకు చెందిన 18 మంది పోలీసు వరించాయలి, మహబూబ్ నగర్ జిల్లా నుండి పతకాలు పొందిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ డి.జానకి అభినందనలు తెలిపారు. ఆదివారం వారికి పోలీస్ ఉన్నతాధికారులు పతకాలను అందజేయనున్నారు.

1. ఎస్.బాల్‌రెడ్డి,ఎస్సై,కంట్రోల్ రూం, మహబూబ్‌నగర్
2. బి సుజాత, ఎస్సై,డీఎస్‌బీ,మహబూబ్‌నగర్
3. ఎండీ ముస్తాక్, ఏఎస్సై,ఉమెన్ పీఎస్,మహబూబ్‌నగర్
4. ఆర్ పద్మలత,ఏఎస్సై,హన్వాడ పీఎస్,మహబూబ్‌నగర్
5. జి యాదగిరి, హెచ్‌సీ,మిడ్జిల్ పీఎస్
6. సీ నర్సింహులు, హెచ్‌సీ, దేవరకద్ర పీఎస్
7. బి నాగిరెడ్డి,హెచ్‌సీ,మూసాపేట, పీఎస్
8. డి.యాదయ్య గౌడ్, హెచ్‌సీ,ట్రాఫిక్ పీఎస్, మహబూబ్‌నగర్
9. ఎస్ రాజేందర్‌రెడ్డి, హెచ్‌సీ,వన్‌టౌన్ పీఎస్ మహబూబ్‌నగర్
10. ఎండీ జాహీరొద్దీన్, హెచ్‌సీ,టూటౌన్ పీఎస్, మహబూబ్‌నగర్,
11. ఎం మధుబాబు, హెచ్‌సీ,డీఎస్‌బీ మహబూబ్‌నగర్
12. పి సత్యనారాయణగౌడ్, హెచ్‌సీ, డీఎస్‌బీ మహబూబ్‌నగర్
13. ఎండీ అల్తాఫ్ హుస్సేన్,హెచ్‌సీ, ట్రాఫిక్ పీఎస్, మహబూబ్‌నగర్
14. పి సురేష్, హెచ్‌సీ,వన్‌టౌన్ పీఎస్, మహబూబ్‌నగర్
15. ఎం గోవర్ధన్‌గౌడ్, ఏఆర్‌హెచ్‌సీ, డీఏఆర్,మహబూబ్‌నగర్
16. రాజేందర్ గౌడ్, ఏఆర్‌హెచ్‌సీ, డీఏఆర్, మహబూబ్‌నగర్
17. ఈ గిరయ్య, హెచ్‌సీ, ట్రాఫిక్ పీఎస్, మహబూబ్‌నగర్

## అవతరణ వేడుకలకు

# ఏర్పాట్లు పూర్తి



విద్యుత్ దీపాల వెలుగులో కలెక్టరేట్

- నేడు రాష్ట్ర అవరతన వేడుకలు
- విద్యుద్దీపాల వెలుగులో కార్యాలయాలు
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి జూపల్లి
- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్1, ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్ కార్యాలయం) లో నిర్వహించే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల కు సంబంధించి స్టేజి,సీటింగ్ ఏర్పాట్లు, వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా ఏర్పాట్లు చేసి స్టాల్స్,సౌండ్ సిస్టం ఏర్పాట్లు కలెక్టర్ పర్యవేక్షించి అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి గా రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాపూర్తిత్యులు శ్రీ జూపల్లి కృష్ణా రావుఉదయం 9 గంటలకుఅమరవీరుల స్మారక స్థూపం, ఆర్ బి అతిథి గృహం, మహబూబ్ నగర్ వద్ద నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారుఉదయం9.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, మహబూబ్ నగర్‌వద్ద మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. ఉదయం 9.40 గంటలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి సందేశం ఉంటుందని అన్నారు .ఉదయం 10 గంటలకుతెలంగాణ అమరరుల కుటుంబ సభ్యులకు సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు ఉదయం 1020 గంటలకువిద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు.ఉదయం 11 గంటలకుస్టాల్స్ సందర్శన,ఉదయం కార్యక్రమ ముగింపు,తదుపరి తేనీటి విందు వుంటుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య శాఖ స్టాల్



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# త్యాగాల తెలంగాణ

- ఉద్యమాలకు ఊపిరిపోసిన ఉస్మానియా
- తెలంగాణ కాంక్షను తెలిపిన తొలిదశ ఉద్యమం
- ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించిన మలిదశ ఉద్యమం
- కేంద్రాన్ని తలవంచిన సకల జనుల సమ్మె
- కేసీఆర్ ఆమరణదీక్షకు దిగివచ్చిన కేంద్రం
- జూన్ రెండున తెలంగాణ ప్రజల సంబురాల సౌరంభం
- పన్నెండవ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నేడు

**భూత్పూర్,జూన్ 1,ప్రభాతవార్త :** త్యాగాల పునాది మీద తెలంగాణ ఏర్పడింది.తెలంగాణ కోసం ఎందరో ఆత్మబలిదానాలు చేశారు.భారత స్వాతంత్ర్యం కోసం జరిగిన ఉద్యమం మొదటిదైతే తెలంగాణ ఉద్యమం రెండో అతిపెద్ద ఉద్యమమని చెబుతారు.నీళ్లు, నిధులు, ఉద్యోగాలలో తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతోందని,దీని వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని భావించిన తెలంగాణ ఉద్యోగులు,విద్యార్థులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే సాధ్యమని తెలంగాణ ఉద్యమానికి తెరలేపారు.ఆంధ్రావలసవాదుల పెత్తనాన్ని పారదోలేందుకు,ఉద్యోగాలలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటించేందుకు 1969లో తొలిదశ ఉద్యమం ఆరంభమైంది.ఈ ఉద్యమానికి ఉస్మానియా యూనివర్సిటీ ఊపిరి పోసింది.ఉద్యమంలో ఉస్మానియా విద్యార్థులు కీలకపాత్ర పోషించారు.దాదాపు 370మంది విద్యార్థులు తెలంగాణ కోసం ప్రాణాలు విడిచారు.ఇదే సంవత్సరంలో ఇరుప్రాంతాల నాయకులు,ఉద్యమకారులు, విద్యార్థులతో కలిసి అప్పటి ప్రధాని ఇందిరాగాంధి పెద్దమనుషుల ఒప్పందాన్ని కుదుర్చారు.దీని ప్రకారం 15సంవత్సరాలకు పైబడి హైదరాబాద్‌లో నివాసముండే ప్రతి ఆంధ్రావాడిని స్థానికుడిగా గుర్తించడం జరిగింది.ఈ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ నాయకులు తెలంగాణ ప్రజా సమితి పేరిట ఓ కొత్తపార్టీని ప్రకటించారు.తెలంగాణ ఉద్యోగులు,విద్యార్థులు తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని కొనసాగించారు.నాటి ప్రధాని నేతృత్వంలో ఎనిమిది సూత్రాల పథకాన్ని రూపొందించారు.1972లో జై ఆంధ్రా ఉద్యమం ఆరంభమైంది. ఆంధ్రా,కోస్తా,తీర ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నదే జై ఆంధ్రా ఉద్యమ ప్రధాన లక్ష్యమని చెప్పవచ్చు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ధ్యేయంగా తెలంగాణ ఉద్యమనేత మాజీ సీఎం కేసీఆర్ 2001 ఏప్రిల్ 21న తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) పేరిట ఉద్యమపార్టీని స్థాపించారు.ఎప్పటికప్పుడు ఆంధ్రా వలసవాదుల ఆటలు కట్టేందుకు,వారి ఆగడాలకు అడ్డుకట్టవేసేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తు వచ్చారు.2009లో హైద్రాబాద్ ఫ్రీజోన్ – మిగతా4లో..

## రైతు భరోసా డబ్బులు ఈ నెల ఆఖరి వరకు

# రైతు ఖాతాలో జమ

**గత ప్రభుత్వము అప్పులు చేయకపోయి ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చేది**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మూడు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి.**



పుల్గర్ జర్ల గ్రామంలో సబ్‌స్టేషన్ శంకుస్థాపన చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, జూన్ 1, ప్రభాతవార్త:** గత ప్రభుత్వము చేసిన అప్పుల కారణంగానే ఇప్పుడు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో హామీలను అమలు చేయలేకపోతుందని రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు మండలంలోని పుల్దర్ జర్ల గ్రామంలో ఆదివారం మూడు కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు 20 లక్షలతో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు ఇందులో 2.9 0 కోట్లతో విద్యుత్తు సబ్ స్టేషన్ 10 లక్షల తో త్రాగునీటి పథకం 43 లక్షలతో సబ్ ప్లాన్ నిధుల ద్వారా డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అడిగిన పలు విషయాలకు ఆయన స్పందించి సమాధానం చెప్పారు రైతు భరోసా పథకం ద్వారా రైతులకు అందరి ఖాతాలో డబ్బులు పడడం లేదు అని అడగగా ఈనెల ఆఖరిలోపు వారి ఖాతాలలో డబ్బులు పడే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రంపై అప్పుల భారం వేయడంతో ఎనిమిది లక్షల కోట్ల అప్పుల కు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తర్వాత 21 మంది ముఖ్యమంత్రి ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలన చేయగా అప్పుడు చేసిన అప్పులు 64 కోట్లు కు పరిమితం కాగా మన తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ చేసినటువంటి అప్పులకే వడ్డీలు కట్టలేక రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందుల పాలవుతుందని ఆయన అన్నారు అయినా కానీ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు రెండు లక్షల రుణమాఫీ కానీ రైతు భరోసా కానీ దీపం పథకం కానీ వృద్ధులకు పింఛన్లు కానీ ఇందిరమ్మ ఇండ్లు కానీ ఇవ్వడానికి ముందుకు వచ్చిందని వీటిని ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అయితే కొన్ని హామీలు పూర్తి చేసేటందుకోసం కొంత సమయం పడుతుందని దానికి ప్రజలు ఎవరు కూడా ఇబ్బందులు పడవలసినటువంటి అవసరం లేదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారానికి గురి కావద్దని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పర్యాటక శాఖ అధికారి కల్వరల్ల నరసింహా ,వీపనగండ్ల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణరెడ్డి, రఘునాథరెడ్డి ,బాల్ రెడ్డి తోపాటు అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కంటైనర్ లారీలో అక్రమంగా ఎద్దుల తరలింపు

## ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



టోల్ ప్లాజా దగ్గర తనిఖీ చేస్తున్న పోలీసులు

**అలంపూర్,మానవపాడు, జూన్ 1 ప్రభాతవార్త :** ఎలాంటి అనుమతులు లేకుండా ఓ కంటైనర్ లారీలో ఎద్దులను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం జాతీయ రహదారిపై పుల్లూరు టోల్ ప్లాజా వద్ద ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బక్రీద్ పండుగను పురస్కరించుకుని టోల్ ప్లాజా వద్ద అధికారులు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది, వెటర్నరీ అధికారులు సంయుక్తంగా కలిసి చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు కంటైనర్ లారీలో 15 ఎద్దులను తరలిస్తున్నారు. వారిని పోలీసులు విచారించగా బెంగళూరుకి చెందిన ఖలీల్ ఏపీ కర్నూల్ పట్టణంలోని మార్కెట్‌లో 15 ఎద్దులను కొనుగోలు చేసి వాటిని హైదరాబాదుకు తరలిస్తున్నట్టు తెలిపారు. అయితే ఈ 15 ఎద్దుల విలువ దాదాపు రూ.4,50,000 ఉంటుందని పోలీసులకు తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఖలీల్, కంటైనర్ డ్రైవర్ ఇజాక్ పాషా పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





ఆవిర్భావ ఏర్పాట్లను చేపడుతున్న దృశ్యం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 1 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సోమవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అతిథి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 10:00 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలంగాణ వేడుకలకు సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే కార్యక్రమా వివరాలను ఈ సందర్భంగా వివరించారు. సోమవారం ఉదయం 9:40 గంటలకు జిల్లా ఎస్పీ, ఉదయం 9:45 గంటలకు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి తెలంగాణ ఆవిర్భావ వేడుకల జిల్లా ముఖ్య అతిథి జి చిన్నారెడ్డి గారు ఉదయం 9 గంటల 50 నిమిషాలకు తెలంగాణ ఆవిర్భావ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఉదయం 9:52 గంటలకు అక్కడే ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నాము వద్ద అమరవీరులకు పుష్పగుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటిస్తారని,తదనంతరం ఉదయం 10:00 గంటలకు ముఖ్య అతిథి జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని చెప్పారు. 10:05 గంటలకు పోలీసుల కవాతు నిర్వహణ ఉంటుందని, ఉదయం 10:15 గంటలకు ముఖ్య అతిథి జిల్లాలో చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల వివరాలను వివరిస్తూ జిల్లాను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. 11:00 గంటలకు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు ఉంటాయని, ఉదయం 11:30 గంటలకు వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలియజేశారు. జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులు, పాత్రికేయులు ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అత్యంత ఘనంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.

## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ దేవుడిచ్చిన వరం

**అమరచింత, జూన్ 1, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల కోసం పేదల ఆరోగ్యం కాపాడడం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ దేవుడిచ్చిన వరమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు, రఫీ అన్నారు. ఆదివారం అమరచింత మండలం లోని సింగంపేట గ్రామానికి చెందిన లక్ష్మికి 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిలి శ్రీహరి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ సహకారంతో గ్రామంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని గ్రామంలో ప్రతి వాడకు సిసి రోడ్లతో పాటు అనేక సంక్షేమా చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులు గౌడ్, బాలయ్య, వెంకటేష్, రఫీ, రంగన్న, అన్నమయ్య, మోహన్, ఆదామ్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేస్తున్న నాయకులు

## అమిస్తాపూర్‌లో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్

**భూత్పూర్,జూన్ 1,ప్రభాతవార్త :** భూత్పూర్ పరిధిలో లోవోల్టేజీ సమస్య త్వరలో తీరనుంది. భూత్పూర్, అమిస్తాపూర్, సిద్దయ్యపల్లి, శేర్పల్లి, హస్నాపూర్, గోప్లాపూర్, నర్సింగాపూర్ తదితర ప్రాంతాలలో ఇటీవల విద్యుత్ అంతరాయాలు, లోవోల్టేజీ సమస్యలతో వ్యవసాయదారులు, ప్రజలు, వినియోగదారులు సతమతమవుతున్నారు. ఈ విషయమై రైతులు, ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ అమిస్తాపూర్‌లోని సర్వేనెంబర్ 527 లో ఎకరం భూమిని గుర్తించి 33/11కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అనుమతులు ఇప్పించడంతో పాటు సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసమయ్యే అన్ని చర్యలు తీసుకున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌డగౌడ్ తెలిపారు. దీంతో అమిస్తాపూర్‌తో పాటు భూత్పూర్ పట్టణంలోని అన్నివార్డులు ఇతర ప్రాంతాల ప్రజలు, రైతులకు ఎంతో మేలు జరుగుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు చొరవ చూపిన ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయాల నిర్మాణాలకు విరివిగా విరాళాలు

**ఆత్మకూర్ జూన్ 1, ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో గ్రామ దేవతల గుడుల పునర్నిర్మాణానికి పట్టణంలోని వివిధ వర్గాల నుండి విరాళాలు విరివిగా అందుతున్నాయి అందులో భాగంగానే ఆదివారం రోజు ఆత్మకూర్ మాజీ వార్డు మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు తన కుమారుడు కార్తికేయ పేరిట ఒక లక్ష 25 వేల రూపాయలను విరాళంగా ఆలయాల గుడి నిర్వాహకులు మొగిలి శ్రీధర్ గౌడ్‌కు అందజేశారు. అంతే కాకుండా పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులు భక్తులు అధిక సంఖ్యలో గ్రామదేవతల ఆలయాల గుడుల పునర్నిర్మాణాలకు మరియు బొడ్రాతి పండుగలు నేపథ్యంలో విరాదాలను అందజేయడం నిరవధికారంగా కొనసాగుతుందని దీంతో పాటుగా సోమవారం నుండి మూడు రోజులపాటు పట్టణంలో జరగనున్న ఉత్సవాలకు ఆత్మకూర్ పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గుడుల పునర్ నిర్మాణ నిర్వహణ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ విలేకరులకు తెలిపారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం

**నారాయణపేట జూన్ 1 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పేదవారికి సొంత ఇంటి కలను నిజం చేస్తూ పట్టణంలో వివిధ వార్డులలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా పట్టణానికి మంజూరైన 306 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నారాయణపేట శాసన సభ్యురాలు డా. చిట్టెం పర్ణిక రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డిలు ఇండ్ల మంజూరి అయిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందిస్తారని నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఇరవైరెండో వార్డులోని దూల్‌పేట గణేష్ మందిర్ దగ్గర ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమిపూజ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా సేవలోనే సంతృప్తి

**మానవపాడు,జూన్ 1 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటు లో ప్రజలకు సేవ చేయడంలోనే తనకు ఆత్మసంతృప్తి ఉంటుందని బిఆర్ఎస్ నేత కిషోర్ అన్నారు. ఆదివారం ఆయన జన్మదినం పురస్కరించుకొని అలంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ ఆలయాలు, ప్రముఖ దర్గా, చర్చిని స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు బ్రేడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఆయన జన్మదినం పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులు పలువురు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అభిమానులకు ఎప్పుడు అండగా ఉంటానని ప్రజా జీవితంలో ప్రజలు సమస్యలు పరిష్కరించ డంలో తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోయినపల్లి భరత్ కుమార్ రెడ్డి, పింఢి జయరాములు, ఆనంద్, దివాకర్, విజయ్, డేవిడ్, పురుషోత్తం, కనకం బాబు, రాజా నందం, తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ సన్నిధిలో బిఆర్ఎస్ నేత కిషోర్,నాయకులు

## గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**మానవపాడు, జూన్ 1 ప్రభాతవార్త :** బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెటర్నరీ అధికారులు శంకరయ్య అన్నారు. ఆదివారం జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా వెళ్తున్న వాహనాలను పోలీసు సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పశుసంవర్ధక శాఖ పోలీసులు సంయుక్తంగా కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని ఆవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ చెక్ పోస్ట్ వద్ద బక్రీదు పండుగ వరకు వాహన తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో వెటర్నరీ అధికారులు, పోలీస్ సిబ్బంది రామాంజనేయులు, వీరు నాయక్ పాల్గొన్నారు.



చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు

## సిలిండర్ పేలి బొలెరో వాహనం దగ్ధం

**నవాబుపేట, జూన్ 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ ఆలయం సమీపంలో సిలిండర్ పేలి బొలెరో వాహనం దగ్ధమైంది. సిలిండర్ పేరుతో పెద్ద ఎత్తున మంటలు చెదిరేగాయి. బొలెరో వాహనం పూర్తిగా దగ్ధమైపోయింది. షార్ట్ సర్క్యూట్‌తో వాహనంలో ఉన్న సిలిండర్‌కు ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కొడంగల్ నియోజకవర్గం లోని ముసిరిపాడు గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం మైసమ్మ తల్లి మొక్కుబడి తీర్చుకునేందుకు వాహనంలో వస్తుండగా ఆలయం దగ్గరలో రోడ్డుపై గ్యాస్ సిలిండర్ నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించి వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఒక్కసారిగా భారీ శబ్దంతో సిలిండర్ పేలడంతో బొలెరో వాహనం యజమాని అప్రమత్తతతో ఒక్కసారిగా హుటా హుటిన వాహనంలో నుండి దిగి ప్రాణాలను కాపాడుకున్నారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది అధికారులు మంటలు అదుపు చేశారు. ఎవరికి ఏ హాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.



సిలిండర్ పేలి దగ్ధమైన బొలేరో వాహనం

### పేదల బిడ్డలకు చదువును దూరం చేయడమే

# ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ

### ప్రభుత్వం తక్షణమే సర్దుబాటు ప్రక్రియను విరమించుకోవాలి : డిటిఎఫ్ డిమాండ్

**ఉప్పునుంతల, జూన్ 1 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా దేశంలోని దళిత, బహుజనుల, పేద వర్గాలకు చదువు దూరమవుతుందని, ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. గోవర్ధన్, జే. రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈవేసవి కాలమంతా ఉపాధ్యాయులకు, అధికారులకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం, ఎంతో హడావుడి చేస్తూ మే నెల మాసం ట్రైనింగ్‌లు, బాధ్యతలు, విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు చెబుతూ, మరో పక్క ప్రాథమిక విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే సర్దుబాటు ప్రక్రియను తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నిజంగా పేద వర్గాల బిడ్డలకు నైపుణ్యమైన విద్యను అందించాలనే తపన ఉన్నట్లయితే, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి కాకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడ్ని తరగతి కి ఒక గదిని నిర్మించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని వారు సూచించారు. ప్రభుత్వం ప్రతి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు మే నెల ప్రతి శుక్రవారం పెడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని సూచిస్తూ, ప్రాథమిక స్థాయిలో 1 నుంచి 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడని, 10 నుంచి 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులని నియమించాలని చెప్పడం, ఒక అశాస్త్రీయమైన, అసంబద్ధమైన విధానాలని ఈ విధానాన్ని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఇది పేద ప్రజల బిడ్డలకు నైపుణ్య విద్యను అందకుండా చేయడంలో భాగమేనని, తద్వారా విద్యారంగాన్ని ప్రైవేటు శక్తులకు అప్పగించడం జరుగుతుందని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభుత్వ విధానాలను తీవ్రంగా నిరసిస్తూ తక్షణమే సర్దుబాటు ప్రక్రియ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కార్మికుల హక్కులకై సమరశీల పోరాటాలకు సిద్ధం

**అమరచింత, జూన్1, ప్రభాతవార్త:** దేశంలో వివిధ రంగాలలో పని చేస్తున్న అసంఘటిత కార్మికుల హక్కులకై టి యు సి ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు సిద్ధమవుతున్నామని టియుసిఐ జిల్లా కార్యదర్శి, ప్రసాద్, టి యు సి ఐ జిల్లా కోశాధికారి, సి. రాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి, కే రాజన్న అన్నారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో టియుసిఐ వనపర్తి జిల్లాప్రథమ మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసి కార్మికుల హక్కుల కోసం పోరాడి విజయాలు సాధించామని వారు తెలిపారు. అలాగే ఐఎఫ్టియు సంఘం నుండి విడి టి యు సి ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కార్మికుల పక్షాన ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు. కార్మికుల హక్కుల కోసం చట్టాల అమలు కోసం ఎన్నో సమస్యల పోరాట నిర్వహించి న ఘనత కార్మికులకు ఉందని అన్ని రంగాలలో కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి జూన్ 11న అమరచింతలో టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర టి యు సి ఐ నాయకులు హాజరవుతున్నారని ఈ మహాసభకు జిల్లాలోని కార్మికులు భారీగా హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సామిల్, కురుమన్న, మసల మనీ, భక్తరాజ్, ఆనంద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



టియుసిఐ వనపర్తి జిల్లా మహాసభల గోడపత్రికను ఆవిష్కరణ దృశ్యం

## టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను మార్చాలి : కార్యదర్శి నరసింహ

**నారాయణ పేట, జూన్ 1, ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణం కేంద్రంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, అభ్యసన సామర్థ్యాలను పెంచాలని, అందుకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు ఉపాధ్యాయుల సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులు లేకుండా చేయడం దారుణమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. ప్రభుత్వం సత్వరమే సర్దుబాటుకు సంబంధించినటువంటి ఉత్తర్వులను పునః పరిశీలించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం ఆలోచన చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడిని నియమించాలని, 30 మంది లోపు విద్యార్థులు ఉంటే ఇద్దరు టీచర్లు, 60 వరకు ఉంటే నలుగురు టీచర్లు ఉండేలా ప్రభుత్వ ఉత్తర్వులు సవరించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది టీచర్లు ఉన్నప్పుడు ప్రజలకు నమ్మకం పెరిగి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తారని, టీచర్ల సర్దుబాటు విషయం కూడా బడిబాట కార్యక్రమం పూర్తయిన తర్వాత అమలు చేయాలని అన్నారు. విద్యార్థులు ఎక్కువగా ఉండి అదనపు టీచర్లు అవసరమైన చోట అవసరమైతే వీవీలను నియమించాలి. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయుటకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం కూడా పూర్తి చేయూత అందించాలని కోరారు.



## మావోయిస్టులతో బేసరత్తుగా చర్చలు జరపాలి

**ఆత్మకూర్ జూన్ 1,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో బేసరతోగా చర్చలు జరపాలని సిపిఐ,, సిపిఎం,, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం రోజు ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శత్రు దేశమైన పాకిస్తాన్ కు సైతం క్షమాభిక్ష పెట్టిన విధంగా వ్యవహరించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని అంతర్గతంగా పేదల హక్కుల కోసం పోరాడుతున్న మావోయి స్టులపై చర్చలు జరపకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు ఆపరేషన్ వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో బేసరత్తుగా చర్చలు జరపాలని తద్వారా అటవీ భూములను కాపాడేందుకు కూడా వీలవుతుందని వారు పేర్కొన్నారు గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా మావోయిస్టులు విజృంభిస్తున్నారని సాకుతో కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి చివరినాటికి దేశంలో మావోయిస్టులను లేకుండా చేస్తానని ప్రకటించడం మానవ హక్కులను కాలరాయడమేనని వారు పేర్కొన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయవిచారని జరిపించడమే కాకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో హోమపక్ష పార్టీల నాయకులు ప్రసాద్ రాబర్ట్ మోష రాజు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

## లట్టుపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

**బిజినేపల్లి, జూన్1 ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతమైన లట్టుపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఇటీవలే ప్రభుత్వం మంగనూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఉత్తర్వులను తీసుకెళ్లారు. ప్రస్తుత మండలంలో అతిపెద్ద గ్రామంలో ఉన్న లట్టుపల్లి గ్రామపంచాయతీని గత ప్రభుత్వంలో 7 గ్రామపంచాయతీలుగా మార్పు చేసినట్లు వివరించారు. గిరిజన ప్రాంతంతో పాటు మారుమూల అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండడం తో మండల కేంద్రంగా ప్రకటిస్తే ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. గౌరారం గంగారం, మంగనూర్ మామిడి మాడ పరిధిలోని ముందరి తండాను కలుపుకొని మండల కేంద్రంగా ప్రకటిస్తే ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందే ఆ అవకాశం లేకపోలేదని గ్రామస్తులు ముక్త కంఠంతో వివరించారు. ఎన్నో ఏళ్లుగా రవాణా సౌకర్యం ఇతరాత్ర మౌలిక సదుపాయాల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం లట్టుపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధివైపు అడుగులు వేయించాలని కోరారు. మాజీ ఎంపీటీసీలు మారేపల్లి చంద్ర గౌడ్ గడ్డం రామచంద్రయ్య మాజీ సర్పంచులు మూడవత్ గోవిందు నాయక్ జంగం వెంకటయ్య చందులాల్ ఎం భారతి ఆర్ పాండు ఆర్ కృష్ణ ఆర్ శంకర్ గ్రామస్తులు కమతం శ్రీనివాస్ రెడ్డి పంతుల తిరుపతిరెడ్డి సుధాకర్ రెడ్డి ఇగురం బాధ వెంకటస్వామి రాజేంద్ర గౌడ్ ఇగురం బాధ శ్రీనివాసులు జియాజి పంతుల బాపూజీ కేతావత్ రాజు టిలేటి వెంకటరెడ్డి రామకృష్ణ భాను ప్రకాష్ సురేష్ బిజెపి జిల్లా నాయకులు గుమ్మకొండ భూషయ్య సిపిఐ నాయకులు మంగంపేట శ్రీనివాసులు చాకలి నాగన్న కమ్మరి శేఖరు లక్ష్మయ్య గౌడ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న లట్టుపల్లి గ్రామస్తులు

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**బిజినేపల్లి,జూన్ 1 ప్రభాతవార్త;** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి సృజనాత్మకతను పెంచుకోవాలని బసవలింగం పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్ సూచించారు. తోటపల్లి సుబ్రహ్మణ్యం మెమోరియల్ హై స్కూల్‌లో నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు ఆదివారం ముగిసాయి. విద్యార్థులకు 1991,96 పూర్వవిద్యార్థుల సహకారంతో శిక్షణా తరగతులు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వేసవి తరగతుల్లో చిత్రలేఖనం, భారతీయ సంస్కృతి, సంప్రదాయలు వ్యక్తిగత వికాసం తోపాటు పలు అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించారు. శిక్షణ తరగతులు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయని, వారి బంగారు భవిష్యత్తులో ప్రతిభ కనబరిచేందుకు తోడ్పడుతాయని చెప్పారు. భవిష్యత్తులో సైతం తోటపల్లి సుబ్బయ్య ఆశయాల కనుగుణంగా ముందుకు సాగుతామని ఆయన చూపించిన విద్య మార్గంలో నడిచి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా నడుచుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు, తిరుపతయ్య, చంద్రశేఖర్, మధుసూదన్, బుచ్చయ్య, ప్రమోద్ కుమార్, జగత్ రెడ్డి, రాములు, జి.నర్సింహారెడ్డి, ప్రవీణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు ధృవపత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

## మరమ్మతులు చేపట్టండి



గుంతల మయమైన రోడ్డు

**మానవపాడు, జూన్ 1 ప్రభాతవార్త :** మండల కేంద్రం నుండి చెన్నిపాడు, పోతులపాడు మీదుగా అలంపూర్ చౌరస్తాకు వెళ్లే రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో చిన్నపాటి వర్షానికే నీళ్లు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు.

## మద్యం మాంసం విక్రయాలు బంద్

**ఆత్మకూర్ జూన్ 1, ప్రభాతవార్త;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సోమవారం నుండి బొడ్రాతి పండుగలు నేపథ్యంలో మద్యం మరియు మాంసం విక్రయాలను నిరవధికంగా నిలిపివేస్తున్నట్లుగా ఆయా వ్యాపారస్తుల నిర్వాహకులు ఆదివారం విలేకరులకు తెలిపారు. పట్టణంలో గత నెల రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న గ్రామదేవతల గుడుల పునర్నిర్మానంతో పాటుగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో బొడ్రాతి పండుగలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజల కోరిక మేరకు మద్యం మరియు మాంసం విక్రయాలను నిలిపివేయడంతో పాటుగా ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నేడు భూత్పూర్‌లో జెండా

## వేడుకల్లో పాల్గొననున్న మాజీ ఎమ్మెల్యే

**భూత్పూర్, జూన్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని, జెండా ఆవిష్కరణ చేస్తారని బీఆర్ఎస్ భూత్పూర్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. తెలంగాణవాదులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## బాంబ్ నిర్వీర్య

## పోలీస్ బృందం, జాగిలాలతో తనిఖీ



జాగిలాలతో తనిఖీ చేస్తున్న దృశ్యం

**నారాయణ పేట జూన్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందాము, పోలీస్ జాగిలలతో నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో, జిల్లా కోర్టు, జనసామర్థ్యం గల ప్రదేశాలలో బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచులు, వాహనాలు ఏమైనా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మండల అధ్యక్షులు రేసులో అరుగురు

## అదృష్టం ఎవరికో మరి....?

**పెబ్బేరు, జూన్ 1 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆరుగురు పోటీపడుతున్నారు కానీ ఒకపక్క అదృష్టం, మరోపక్క పార్టీ ఎవరి పేరు ప్రకటిస్తుందని కార్యకర్తలు చాలా ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు. ఇంతకు దీనికి ముగింపు ఎప్పుడు కొత్తగా ఎన్నికైన గ్రామ అధ్యక్షులు పోటాపోటీగా ఎవరు ఎవరని వేచి చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం పార్టీ కోసం పనిచేసిన వ్యక్తులకి అధ్యక్ష పదవి దక్కుతుందని అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నట్లు చెప్తున్నారు. కానీ ఇద్దరి మధ్య గట్టి పోటీ ఉందని కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. పదవుల కోసం పెద్ద సంఖ్యలో నాయకులు పోటీపడుతున్న ఎవరికి వారు ఎమ్మెల్యేల వద్ద, అధిష్టానం వద్ద సంప్రదింపులు చేసుకుంటున్నారు. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది పదవుల కోసం నేతలు ప్రయత్నాలు జోరందుకున్నాయి. కాగా దరఖాస్తుల ప్రతిపాదించిన పేర్లను జిల్లాల్లో డీసీసీ ఫైనల్ చేయనుందని సమాచారం.

## ఆర్యవైశ్య సంఘం

## పట్టణ అధ్యక్షుడిగా బచ్చు రాము



నియామక పత్రం అందించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

**వనపర్తి రూరల్, జూన్ 1 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా బచ్చు రామును ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం శ్రీ కన్యక పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన ఎన్నికలో బచ్చురామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అభివృద్ధితో పాటు, ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆర్యవైశ్య పేద విద్యార్థుల కోసం ఆర్థికంగా ఆదుకునేందుకు కృషిచేస్తానన్నారు. ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను వాళ్లకు చేరే విధంగా చొరవ చూపుతానని చెప్పారు. రాబోయే కాలంలో సంఘం తరఫున ఆరోగ్య క్యాంపులను నిర్వహిస్తానని తెలిపారు.

## ఊర్కొండపేటకు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు హర్షణీయం

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**

**ఊర్కొండ, జూన్ 1 ప్రభాతవార్త:** ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామానికి 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేసినందుకు ఊర్కొండపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలోని ఊర్కొండపేటలో విద్యుత్ అంతరాయంతో రైతులకు ఇబ్బందిగా మారిందని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఊర్కొండపేట గ్రామానికి రూ. 2,61,11 కోట్లతో ప్రభు త్వం ద్వారా 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ఊర్కొండపేట గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనార్టీ సెల్ అబ్దుల్ సమీ, నాయకులు శ్రీనివాసులు, వహిదొద్దిన్, మనోహర్ రెడ్డి, మన్సూర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ల పంపిణీ

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**వెల్దండ, జూన్ 1 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలు ఆర్థికంగా భరోసానిస్తున్నారని, టాస్క్ సిఓ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి, తలకొండపల్లి, కడ్తల్ మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరుచేసిన రూ.6,66,500/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ పలు అనారోగ్య కారణాలతో వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన 22 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.6,66,500/- చెక్‌లను అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పంతులనాయక్, నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకట్ నాయక్, శ్రీను నాయక్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, లక్ష్మణ్, తరుణ్, స్వామి, కృష్ణయాదవ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

## రాష్ట్రస్థాయి అథ్లెట్ పోటీలకు రాచుర్ క్రీడాకారులు

**వెల్దండ, జూన్ 1 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని రాచూరు గ్రామానికి చెందిన పలువురు చిన్నారులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ అసోసియేషన్ సబ్ జూనియర్ 11 క్రీడలకు ఎంపికై ఆదివారం పోటీలలో పాల్గొనడానికి తరలివెళ్లారు. వారికి అంతర్జాతీయ క్రీడాకారుని లావణ్యరెడ్డి క్రీడా దుస్తులను అందించి మాట్లాడుతూ క్రీడల్లో మంచి భవిష్యత్తు ఉందని గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయికి రావడం చాలా గొప్ప విషయమని అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు అందరూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభ చాటాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక అసోసియేషన్ అధ్యక్షుడు విజయేందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూల పోగులస్వాములు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




రాష్ట్రస్థాయి అథ్లెట్ పోటీలకు ఎంపికైన రాచుర్ క్రీడాకారులు

## అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ

**అలంపూర్ జూన్ 1 ప్రభాతవార్త :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు హైదరాబాదు కు చెందిన తామరాడ ప్రసాద్ కుటుంబ సభ్యులు 249 గ్రాముల బరువు గల వెండి కిరీటమును అధికారి చంద్రయ్య చారి కి ఆదివారం రోజు ఆలయ కార్యాలయంలో అందజేశారు. 25000 ఉంటుందని ఆలయ అధికారి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠంగా వీరాజిలుతున్న శ్రీ జోగులాంబ దేవి అమ్మవారికి భక్తులు వివిధ రూపాలలో అమ్మవారికి స్వామివారికి అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**క్యాంపు కార్యాలయంలో పాల్గొననున్నా ఎమ్మెల్యే**

**కల్వకుర్తి, జూన్ 1 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొనున్నారని స్థానిక నాయకులు బృంగి ఆనంద్ కుమార్, కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు తెలిపారు. పట్టణంలోని, మండలంలోని నాయకులు కార్యకర్తలు ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అదే విధంగా పట్టణంలోని అన్ని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయల వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి అన్ని కార్యాలయాల వద్ద ఏర్పాట్లు చేశారు.

## పోరాడి రిటైర్మెంట్ బెనిఫిట్ సాధించిన అంగన్వాడీలకు జేజేలు

**సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రాం**

**నారాయణపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :** దశలవారీగా అంగన్వాడీలు పోరాటం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం రిటర్మెంట్ జీవో 8 జారీ చేయడం జరిగిందని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు శశికళ, జిల్లా కార్యదర్శి మంజుల, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బండమీది బాల్‌రామ్‌లు సంయుక్తంగా ఆదివారం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పట్టు వదలని విక్రమార్కుల్లా అంగన్వాడి పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం దిగి వచ్చిందని పోరాడి పదవీ విరమణ ప్రయోజనాలు ఉపాధ్యాయులకు 2లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయాలు సాధించిన అంగన్వాడీలకు జేజేలు తెలిపారు. ఈజీఓ సవరించి గతప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2024 జూలై నుంచి రిటైర్డ్ అయిన అంగన్‌వాడీలకు కూడా వర్తింప చేయాలన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

**వెల్దండ, జూన్ 1 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 1998-99వ సంవత్సరంలో 10 తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపాఠశాలలో పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరి తాము చదువుకున్న పాఠశాల ఆవరణ కలియతిరిగి ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాలలో చదువు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో చదువుకున్న ఆనాటి జ్ఞాపకాలు ఎంతో మధురమని, ఇదే స్నేహాన్ని మున్ముందు మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో అనాటి ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీరాములు, రఘురాములు, రామానాచారి, టి.వెంకట్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్‌గౌడ్, బి.శ్రీనివాసులు, మల్లేష్, మణిపాల్‌రెడ్డి, శంకర్, బాలమణి, మహాలక్ష్మి, శిల్పవెంకటమ్మ, సునీతతో పాటు తదితరులు ఉన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

# రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

**రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము లేదు**

**బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**

**బిజెపి నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, మున్నూరు రవీందర్**

వనపర్తి క్రైమ్, జూన్ 1 ప్రభాతవార్త : రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారని జిల్లా బిజెపి పార్టీ నాయకులు డి. నారాయణ మెంటే పల్లి, పురుషోత్తం రెడ్డి, మున్నూరు రవీందర్, పేర్కొన్నారు. ఆదివారం నాడు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో లక్ష్మి కృష్ణ గార్డెన్స్‌లో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు ఈ సందర్భంగా డి.నారాయణ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో 20 రోజులుగా కుప్పలుగా పేరుకుపోయినా ధాన్యాన్ని తూకం వేయకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని శ్రీరంగాపూర్ మండల కేంద్రం కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం సంచులను వెంటనే తూకం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు ను ఫోన్ ద్వారా సమస్యలు తెలియజేశామని అన్నారు. అందుకు అదనపు కలెక్టర్ స్పందించి ఆయనే స్వయంగా కొనుగోలు కేంద్రం సందర్శించి రెండు మూడు రోజుల్లో పూర్తిగా ధాన్యాన్ని కాంటా చేసి రైతులకు న్యాయం చేస్తారని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు, సీఎంఆర్ ప్రక్రియలో పదేళ్ల బిఆర్ఎస్ 18 నెలలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాణానికి బొమ్మ బొరుసుగా వ్యవహరిస్తూ రైస్ మిల్లలతో కుమ్మక్కై భారీగా అవినీతికి తెరలేపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం. సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన దాన్యం ఉత్పత్తికి మూడు రెట్లు ఉత్పత్తి అయిందని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్పత్తికి సరిపోను రైస్ మిల్లులు లారీలు హమాలీలు గన్నీ బ్యాగులు అందించే విషయంలో పూర్తిగా విఫలం చెందారని ప్రభుత్వానికి అధికారులకు సమన్వయం కొరవడి రైతు అరిగోస పడుతున్నారని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వరి కొనుగోలు విషయంలో అసమర్ధతతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 14 రకాల చిరుధాన్యాలపై మద్దతు ధర పెంచి రైతులకు అండగా నిలిచారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంటే మోడీ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని రాబోయే వర్షాకాలం దుష్ట కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ జూలై ఆగస్టు నెలలకు ఒకేసారి పంపిణీకి ఆదేశాలిచ్చారని సన్న బియ్యం పేరిట కాంగ్రెస్ నాటకాలు ఆడుతుందని రేషన్ షాపులలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం తన నిధులతో ఉచితంగా పంపిణీ చేస్తుంటే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో మంత్రుల ఫోటోలు వేసుకొని ఉద్దెర ఫోజులిస్తున్నారని దుయ్యబట్టారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు రాచాల పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి, జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగు పోవు కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ

## ఒకే దేశం ఒకే ఎలక్షన్‌కు అందరూ మద్దతు ఇవ్వాలి

**వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై అవగాహన కార్యక్రమం**

**బిజెపి సీనియర్ నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి**

**వనపర్తి క్రైమ్, జూన్ 1 ప్రభాతవార్త :** ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ మొదటి స్థానంలో నిలవాలంటే జమిలి ఎన్నికలకు మద్దతివ్వాలని బిజెపి రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మండలంలోని చిమన గుంటపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన ఒకే దేశం ఒకే ఎన్నిక (వన్‌నేషన్ వన్ ఎలక్షన్) అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రజా ఆర్థిక వ్యవస్థలో దేశాన్ని అధః పాతాళానికి పరిమితం చేస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన 11 ఏళ్ల పాలనలో అమెరికా చైనా తర్వాత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టారని స్వాతంత్రానంతరం నాటి ప్రధానమంత్రి నెహ్రూ జెమిలీ ఎన్నికలు నిర్వహించగా తదనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల రాజకీయ నేతలతో పార్లమెంటు శాసనసభ స్థానిక ఎన్నికలు వేరువేరుగా నిర్వహించుతూ ఎలక్షన్ కోడ్‌ల పేరిట దేశాన్ని అభివృద్ధి చెందకుండా కమ్యూనిస్టు పార్టీతో కలిసి ముస్లిం టెర్రరిస్టుల చందాలకు అలవాటు పడి దివాలా తీయించారని మొన్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గాందాడి కూడా ముస్లిం హిందువల మధ్య మత ఘర్షణలను తెరలేపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేయాలనుకున్న టెర్రరిస్ట్ దేశాలకు ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత రక్షణ వ్యవస్థ యొక్క ప్రతిభాపాటవాలను ప్రపంచానికి తెలియజేయడం జరిగిందని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలబెట్టాలంటే, శాసనసభ శాసనమండలి పార్లమెంట్ ఎన్నికలు ఒకే దఫాలో స్థానిక ఎన్నికలు ఒకే దఫాలో జరిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు భారతదేశాన్ని మొదటి స్థానం అడ్డుకోవడం ఎవరికి సాధ్యం కాదని దీనికి ప్రతి ఒక్కరు కూడా అవగాహన కల్పించుకొని వన్ నేషనల్ వన్ ఎలక్షన్ ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి ఎన్నికలకు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు సంత వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు చిన్నయ్య యాదవ్, లక్ష్మికాంత్ రెడ్డి, సత్యనారాయణ రావు మధుసూదన్ రెడ్డి కర్ణాకర్ నీలేందర్ తదితరులు పాల్గొన్నారు



వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై అవగాహన కల్పిస్తున్న బిజెపి నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి

## ఆవాజ్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**గద్వాల, జూన్ 1, ప్రభాత వార్త:** జూన్ 21, 22 న గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే ఆవాజ్ మైనారిటీ సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఆవాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఎండి.జబ్బార్ ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నల్లకుంట, ఉర్దూఘర్ ,షాది ఖాన లో జరిగిన మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమం లో ప్రజలు కులాలు, మతాలు ప్రాంతాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అల్ప సంఖ్యాక వర్గాల పై దాడులు పెరిగాయని, ప్రశ్నించే శక్తులపై కుల మత జాతి ముద్రలు వేసి విభజన రాజకీయాలను ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. మైనార్టీల హక్కులను కాలరాస్తూ విద్యా, వైద్య రంగాల్లో తీవ్ర అన్యాయం చేస్తున్న పాలక విధానాలను మేధావులు ముక్త కంఠంతో వ్యతిరేకించాలని కోరారు. గద్వాల జిల్లాలో ముస్లిం మైనారిటీ పేదలకు మెరుగైన విద్యా, వైద్య సదుపాయాలు అందించాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలలో ముస్లిం మైనారిటీలకు 10 శాతం అవకాశం కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంలో మొదటిసారిగా జరుగుతున్న ఆవాజ్ రాష్ట్ర మహాసభలకు ప్రజలు, ఉద్యోగ, ఉపాద్యాయ, ప్రజా సంఘాలు, కార్మికులు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకున్నారు. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎంపీ మల్లు రవి , ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, చైర్మన్ గా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కన్వీనర్లుగా ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా సరిత తిరుపతయ్య , కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పి చైర్మన్, రాష్ట్ర మహాసభల సభ్యులుగా బీ ఎస్ కేశవ్, ప్రధాన కార్యదర్శిగా ఎండి జబ్బార్, చీఫ్ ఆర్గనైజర్ కోశాధికారిగా అతికూర్ రెహమాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహమ్మద్ రహమతుల్లా, మహాసభల కో ఆర్డినేటర్ లుగా నాగర్ దొడ్డి వెంకట్రములు అఖిలపక్ష కమిటీ నాయకులు, మధు సూధన్ బాబు అడ్వకేట్, వెంకటస్వామి సిపిఎం జిల్లా కార్యదర్శి, ఆంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి తో పాటు వివిధ రంగాలలో ప్రముఖులుగా ఉన్న వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ వి కుర్వ పల్లయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, ఐద్వా మహిళా నాయకురాలు నర్మద రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు తాహేర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ అబ్దుల్ జలీల్, అబ్దుల్ నయిమ్ పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్ పాషా, యునిష్ ఖాన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడు తున్న అవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బార్

## దళితుల భూములు కోతకు గురవుతున్న పట్టించుకోని నీటిపారుదల శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు

**వర్షాకాలం ప్రారంభమైన ప్రారంభం కానీ కత్వ పనులు**

**ఖిల్లా గణపురం, జూన్ 1 , ప్రభాతవార్త:** మల్కిమియాన్ పల్లి గ్రామ పరిధిలోని పిల్లి వాగు దాదాపు రెండు కిలోమీటర్లు పొడవునా ఈ గ్రామ పరిధిలో ప్రవహిస్తుంది. గతంలో వచ్చిన భారీ వర్షాలతో పాటు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఘనప సముద్రం మెయిన్ బ్రాంచ్ కాలువ ద్వారా వచ్చే వరద నీటిని పిల్లి వాగు వెంబడి కిందకి వదలడంతో భారీ ప్రవాహానికి మలికి మీయాన్ పల్లి గ్రామ శివారు. లో గతంలో ఘనప సముద్రానికి వరద నీటిని తరలించడానికి సర్వే నంబర్ 104లో కత్వను నిర్మించి గణప సముద్రానికి పెద్దవాగు ద్వారా నీటిని తరలించేవారు దీంతో గణప సముద్రం చెరువు నింపడంతో పాటు ఆ పరిసర ప్రాంతాల రైతులకు సాగునీరు అందేది. ఏడాది క్రితం అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పిల్లి వాగు వెంబడి ఉండే శివారు గ్రామాల రైతులతోపాటు మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు తమ గ్రామానికి చెందినగణప సముద్రం ముంపులో మునుగు వాటుకు గురవుతున్న భూములరైతులుపిల్లి వాగు డైవర్షన్ కాలువ కత్వను ఎడమ వైపుకు జెసిబిల సహాయంతో తొలగించడంతో వరద నీరంతా ఒక వైపై రావడంతో ఆ పరిసర ప్రాంతాలకు చెందిన రైతులపొ లాలతోపాటు దళిత బంధు ద్వారా పౌల్ట్రీ ఫారములు డైరీ ఫామ్ లకు చెందిన పలు షెడ్లు వరదలో కొట్టుకుపోయాయి. దళితులు మరి బీసీ వర్గాలకు చెందిన రైతులకు ఒక్కొక్కరికి 10 గుంటల నుండి ఎకరా లోపే భూమి ఉండడంతో రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గత వర్షాకాలం ముగిసిన తర్వాత మండలానికి చెందిన స్థానిక కాంట్రాక్టర్ డ్యామేజ్ అయినకత్వ సగభాగాన్ని తొలగించి బేస్మెంట్ వరకు పూర్తి చేశారు. ఇంతలోనే పిల్లి వాగు పై నిర్మిస్తున్న క త్వను పరీక్షించడానికి వచ్చిన జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు క త్వ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఆ వి వే య్ వా ల ని కాంట్రాక్టర్ను ఆదేశించి వెళ్లిపోయారు. వర్షాకాలం ప్రారంభమైందని ఈ కత్వ నిర్మాణం చేస్తే గణప సముద్రం లకు నీరు చేరడంతో పాటు చెరువు కింద ఉన్న రైతుల పొలాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందన్నారు దీనివల్ల కత్వ కింద ఉన్న సన్నా చిన్నకారు రైతుల కులాలు కోతకు గురి కాకుండా ఉంటాయని ఇకనైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోని కత్వ పూర్తి చేసి నిరుపేదలైన సన్నకారు రైతుల భూములను వరద తాకిడికి గురి కాకుండా కాపాడాలనికోరుతున్నారు.



వరద తాకిడికి గురైన దళితుల పౌల్ట్రీ ఫారం డైరీ ఫామ్ లు



వరద తాకిడికి భూమి కొట్టుకపోయినా నిరుపేద రైతుల భూములు

## రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు పోలీసుల రిహార్సల్స్



రాష్ట్ర అవతరణ దినోత్సవానికి రిహార్సల్స్ చేస్తున్న పరేడ్ సిబ్బంది

**నారాయణపేట, జూన్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో అడిషనల్ ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో సాయుధ పోలీస్ బలగాలు సెర్మోనియల్ గార్డ్ ఆఫ్ అనర్ రిహార్సల్స్ నిర్వహించడం జరిగింది. పరేడ్ కమాండర్‌గా ఆర్ఎస్ఐ శివశంకర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమానికి పరేడ్ బాగా చేయాలని అదనపు ఎస్పీ సిబంధికి పలు సూచనలు చేయడంజరిగింది. ఈకార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ మద్దయ్య, సాయుధ పోలీసు బలగాలు పాల్గొన్నారు.

## ఉప్పునుంతలలో ఘనంగా తృతీయ బొడ్రాయి వార్షికోత్సవాలు



బొడ్రాయికి జలాభిషేకం చేయడానికి తరలి వస్తున్న గిరిజనులు

**ఉప్పునుంతల, జూన్1 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఆదివారం బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు, హోమం, తీర్థ ప్రసాదాల వితరణ, గ్రామంలో ఉన్న బొడ్రాయికి జలాభిషేకం, పాలాభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం పోచమ్మ వద్ద బోనాలతో భారీ ఎత్తున ఊరేగింపుతో వెళ్లి పోచమ్మ గుడి వద్ద వైవిధ్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శివాలయంలో దాతలు అందించిన ఆర్థిక సహాయ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మల్లురవికి ఘన సన్మానం

**వెల్దండ, జూన్ 1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా ఎంపీ మల్లురవి నియమితులయ్యారు. ఢిల్లీ నుండి రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ఆదివారం రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎంపి మల్లురవిను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము అంజయ్య, కృష్ణ, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్‌తో కండరాలు పటిష్టం




సైక్లింగ్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్, జూన్ 1 ప్రభాతవార్త:** ప్రతి రోజూ క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం ద్వారా మానవ శరీరంలోని కండరాలు పటిష్టంగా తయారై సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని మక్తల్ ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నర సింహ గౌడ్ అన్నారు. సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ పట్టణంలో సైక్లింగ్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నల్లజానమ్మ ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పట్టణ ప్రధాన వీధుల గుండా క్రీడాకారులు సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు. జూన్ 3న జరిగే ప్రపంచ సైక్లింగ్ దినోత్సవం సందర్భంగా మక్తల్ పట్టణంలో సైక్లింగ్ ర్యాలీని నిర్వహించడం అభినందనీయమని వారన్నారు. మక్తల్ ప్రాంత క్రీడాకారులు సైక్లింగ్‌లో జాతీయ స్థాయిలోనూ రాణించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, బి. గోపాలం, సత్య ఆంజనేయులు, విష్ణువర్ధన్, రమేష్ కుమార్, రాఘవేందర్, దామోదర్, మీనా కుమారి, సమత, అంజలి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మ్యాజిక్ షో



ప్రదర్శన ఇస్తున్న నిర్వాహకులు

**మహబూబ్‌నగర్ జూన్1, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని అప్పన్నపల్లి సమీపంలోని మయూరి ఎకో పార్క్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో నక్షత్ర ఈవెంట్స్ వారు ఆదివారం మ్యాజిక్ షో నిర్వహించారు. ఈ మ్యాజిక్‌షోని నక్షత్ర ఈవెంట్స్ ప్రవీణ్ పర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఈ షో సందర్శకులను ఎంతో ఆకట్టుకుంది. అదేవిధంగా జూన్ 5 వ తేదీన ప్రపంచం పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ తరపున " ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ గ్లోబాలిటి" అనే థీమ్ మీద ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించ నున్నారు. ఆసక్తి గలవారు 9700042022 ఈ నెంబర్ కి కాల్ చేసి తమ పేర్లు నమోదు చేసుకో వాలని డీఎఫ్‌వో సత్యనారాయణ ఒక ప్రకటన లో తెలిపారు. 5న కలెక్టర్ గారి చేతులమీదుగా విజేతలకి బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.

## 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**నారాయణ పేట, జూన్ 1 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరికల్ మండల కేంద్రానికి చెందిన 1)జి. శ్రీనివాసులు 2)ధన్వాడ మండలం, హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన దొంకాల వెంకటయ్య అనే వ్యక్తులు మరికల్‌లోని కుమ్మరి వాడలో శ్రీనివాసులుకు చెందిన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి నకిలీ పతి విత్తనాలు నిల్వంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 100 కేజీల నకిలీ పతి విత్తనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి వ్యవసాయ అధికారి షేక్ మీహిజర్ రెహమాన్ పంచనామా అనంతరం శ్రీనివాసులు, వెంకటయ్యల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాము తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా రైతులకు నకిలీ, కాలం చెల్లిన పత్తి విత్తనాలు, నాసిరకం ఎరువులను అమ్మిన ఆ వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

01ఎంబిఎన్ఆర్ 30: నకిలీ విత్తనాలు పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## 3నుంచి భూభారతి సదస్సులు

**మల్దకల్ ,జూన్ 1, ప్రభాతవార్త;** మల్దకల్ మండలంలోని ఈ నెల 3తేదీ నుండి 16వ తేదీ వరకు గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి తహసిల్దార్ ఝాన్సీ రాణి తెలిపారు. 3న శేషంపల్లి, పాల్వాయి,4న కుర్తి రావులచెరువు, అమరవాయి 5న తాటికుంట,బూడిదిపాడు 6ననాగర్ దొడ్డి,బిజ్వారం,9న విఠలాపురం,నేతువానిపల్లి 10న మల్లెందొడ్డి,సద్దలోనిపల్లి 11న ల్యాకరు, మద్దెలబండ,12న ఎద్దులగూడెం,ఉలిగేపల్లి,13న చర్ల గార్లపాడు,అడవి రావులచెరువు,16నమల్దకల్ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ఎస్సీలు అయినందుకు

## ఎవ్వరి టాయిలెట్లు వారే కడుకోవాలా..

**- జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య**

**జడ్చర్ల, జూన్1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకుల పాఠశాలలు లేకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నదని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య ఆరోపించారు. రాష్ట్ర ఎస్సీ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని గురుకులంలో చదువుతున్న విద్యార్థులు పారిశుధ్యం పనులు, టాయిలెట్స్ ఎవ్వరవి వారే కడుక్కోవాలి అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మంత్రుల పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో వారి పిల్లలు వారే టాయిలెట్లు కడుగుతున్నారా అని దుయ్యబట్టారు. విద్యార్థి దశలో పిల్లలపై వివక్ష చూపడం తగదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు ఎవ్వరి టాయిలెట్స్ వారే కడుక్కోవాలని సర్క్యులర్ తేవాలన్నారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారి టాయిలెట్స్ వారే కడుకోవాలి అని ఆదేశాలు జారీచేసిన వర్షినిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షినిని సదరు ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఒబేదుల్లా జన్మదినం వేడుకలు


ఒబేదుల్లాను సన్మానిస్తున్న నాయకులు

**మహబూబ్‌నగర్ జూన్1, ప్రభాతవార్త:** టిపిసిసి ఉపాధ్యక్షులు, సీనియర్ నేత, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కొత్వాల్ నివాసంలో ఆయన చేత కేక్ కట్ చేయించి పూలబొకేలు అందజేసి శాలువాలతో సన్మానం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఉబేదుల్లా కొత్వాల్ ఎన్ఎస్ యుఐ నుంచి ఎదిగి ఉమ్మడి జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా పనిచేసి ఎంతోమంది నాయకులు, కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలిచినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉంటూ రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. కొత్వాల్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా కాంగ్రెస్ ఆదివాసి విభాగం అధ్యక్షులు లింగం నాయక్, నాయకులు అజ్మత్ అలీ, అవేజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలోని సంజపుర్ జై బాపు-జై భీమ్-జై సంవిధాన్

**కల్వకుర్తి, జూన్ 01 ప్రభాతవార్త:**కల్వకుర్తి మున్సిపాలిటిలోని 9 వార్డు సంజాపూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జై బాపు-జై భీమ్ - జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి కల్వకుర్తి మాజీసర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ హజరై రాజ్యాంగం పరిరక్షణ, జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమం ఉద్దేశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరెటి శ్రీను, అధికార ప్రతినిధి పుస్తకాల రాహుల్, రేష్మ బేగం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆంజనేయులు, లక్ష్మయ్య, బక్కయ్య, మల్లేష్, నిరంజన్, రామకృష్ణ, వెంకటేష్, బాలయ్య, శీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ సమ్మేళనం


సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

**దేవరకద్ర, జూన్ 1 ప్రభాతవార్త :** మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004, 05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారు అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని సంబురపడ్డారు. తమ గురువులైన రామాచారి వెంకట్‌స్వామి, రాములు వహీద్‌ఖాన్, బాలలింగం, భాగ్యరేఖ, ఉమాపతి రెడ్డి, వెంకటేశ్వర్లు, బాలరాజు, రాంగోపాల్, ముస్తఫాలను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్నేళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందనే పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో

## పరిగి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి

**గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి.**


భూమి పూజ చేస్తున్న జితేందర్ రెడ్డి

**గండీడ్, జూన్ 1 ,ప్రభాతవార్త ;** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం గండీడ్ మండల పరిధిలోని అంచన్ పల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు, రైతులకు, పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం చైర్మన్ లక్ష్మీనారాయణ, గండేడ్ మాజీ ఎంపీటీసీ బాలయ్య, వెన్నచెడు మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్య గోచరం

**ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన రేవంత్‌రెడ్డి సర్కార్**

**మాయమాటలతో పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ**

**బిఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీర్**

**వనపర్తి క్రైమ్, జూన్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలం గడిచినా కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మిగిలిపోయాయని రాష్ట్రంలో ఇంత తక్కువ కాలంలో ప్రజల నుండి వ్యతిరేకత మూట కట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని భారత రాష్ట్ర సమితి నాయకుడు షేక్ జహంగీర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పైన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినప్పుడు ప్రజల్లో ఎక్కడ కూడా వ్యతిరేకత కనిపించలేదని ఆయన గుర్తు చేశారు. కెసిఆర్ ఎక్కడ చూసినా అభివృద్ధి చేసి చూపించాడని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహం కోసం మాత్రమే పనిచేస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత పథకాలను ప్రజలకు ఊరిస్తూ ఉచిత ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 420 హామీలు ఇప్పటికీ అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని రైతు భరోసా పథకంగా పేరు మార్చి రైతులను రైతులను ఏ మార్చారని, ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 7500 ఎక్కడున్నాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లక్ష రూపాయల రుణమాఫీ రైతులకు మాఫీ చేయలేదని ఏ పథకం చూసిన అమలుకు నోచుకోలేదని అన్నారు. ఒకటి కాదు రెండు కాదు కొన్ని వందల హామీలు గత ఎన్నికల్లో అధికార దాహం కోసం తెలంగాణ ప్రజలను వంచించి మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరం కాలంలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఎక్కడ భర్తీ చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. అంతేకాక ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసుకుంటే తులం బంగారం ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. బాలికల చదువుల కోసం స్కూటీలు ఎక్కడ ఉన్నాయి. రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఎక్కడ ఉన్నాయి. రైతు భరోసా ఎక్కడ ఉంది. రుణమాఫీ ఎక్కడ ఉంది. ఈ రాష్ట్రం అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అప్పుల రాష్ట్రంగా మారుస్తుందని ఆయన విమర్శించారు. నెలకు రూ.18,500 కోట్ల ఆదాయం వస్తే అందులో మంత్రుల వాటా ఎమ్మెల్యేల వాటా ముఖ్యమంత్రి వాటా బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ మంత్రి కూడా హెలికాప్టర్లో ప్రయాణించలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు హెలికాప్టర్లో ప్రయాణిస్తూ ప్రజల సొమ్ము వృధా ఖర్చు చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే గెలిచే పరిస్థితి లేదని అందుకే భయపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేక పోతున్నారని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ రైతులకు మద్దతు ధర ధాన్యం కొనుగోలు కేంద్రాలు వరి ధాన్యం, బోనస్ బోగస్‌గా మారిందని షేక్ జాంగిర్ విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పచ్చి మోసం జరుగుతుందని ఈ విషయం బిఆర్ఎస్ పార్టీ పదేపదే ఆరోపణ చేసిన కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని రైతులు కూడా ఈ ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నారని రాబోయే రోజుల్లో ఈ పార్టీకి శంకరగిరి మాన్యాలు తప్పవని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం రాష్ట్ర ప్రజల కోసం రైతాంగం కోసం పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజలు ఇప్పటికైనా గుర్తుపెట్టుకుని ఈ ప్రభుత్వాన్ని తొందరగా ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.

## త్యాగాల తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అంశం మలిదశ ఉద్యమానికి దారితీసింది. మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఉద్యమం ప్రజల్లో దావాలనంగా ఎగిసిపడింది. 2009 నవంబర్ 29న కేసీఆర్ నిరవధిక ఆమరణదీక్షబూనారు. దీక్షను భగ్నం చేసేందుకు పోలీసులు విశ్వప్రయత్నాలు చేసి కేసీఆర్‌ను ఖమ్మం జిల్లా జైలుకు తరలించారు. జైలులో కూడా కేసీఆర్ దీక్షను విడనాడలేదు. దాదాపు 11రోజుల పాటు కేసీఆర్ ఆమరణదీక్ష చేపట్టారు. పరిస్థితి విషమించి చేజారడంతో ప్రజల ధ్యమాన్ని ఉధృతం చేశారు. పరిస్థితి విషమించడంతో దిగివచ్చిన కేంద్రం 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్న అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ప్రకటన చేశారు. కేంద్రం నుంచి ప్రకటన వెలువడిన 24గంటల్లోనే ఆంధ్రా వలసవాదులు సమైకాంధ్ర కోసం ఉద్యమాన్ని చేపట్టారు. దీంతో తెలంగాణ ప్రకటన అంశాన్ని కేంద్రం యూ టర్న్ తీసుకుంది. దీంతో తెలంగాణ మలిదశ ఉద్యమం మళ్లీ ఉవ్వెత్తున ఎగిసిపడింది. 2010లో కేంద్రం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను గుర్తించాలని, దాని కోసం శ్రీకృష్ణ కమిటీ వేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో శ్రీకృష్ణ కమిటీ తీవ్ర జాప్యం చేయడంతో టీఆర్ఎస్‌లోను, తెలంగాణ ప్రజల్లోను తీవ్ర అసంతృప్తి నెలకొంది. 2011లో తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, సింగరేణి, ఆర్టీసీ కార్మికులు, ప్రజలు తమ తెలంగాణ రాష్ట్ర కాంక్షను రోడ్లపైకి వచ్చి బలంగా వినిపించారు. దాదాపుగా 42రోజుల పాటు సకల జనుల సమ్మె జరిగింది. రోడ్లపైనే వంటా వార్పులు నిర్వహించారు. విద్యార్థుల మిలియన్ మార్చ్ నిర్వహించారు. అన్ని రకాల చర్చలు, సిఫార్సులను అధ్యయనం చేసిన కేంద్రం చిట్టచివరకు 2013 జూలై 30న కేంద్రంలోని కాంగ్రెస్ కోర్‌కమిటీ పది జిల్లాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అధికారికంగా ప్రకటించింది. 2014 ఫిబ్రవరి 7న తెలంగాణ ముసాయిదా బిల్లుకు కేంద్రం ఆమోదం తెల్పింది. 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం జరిగింది. తెలంగాణ 11వసంతాలు పూర్తి చేసుకుని ముచ్చటగా పన్నెండవ వసంతంలోకి అడుగిడుతోంది తెలంగాణ. ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా కార్యాలయాలు, సంఘాల కార్యాలయాలు, విద్యాలయాలు, సంస్థల కార్యాలయాలు సర్వాంగ సుందరంగా తయారయ్యాయి. ఆవిర్భావం రోజున జాతీయ జెండాలను ఎగురవేసి తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికు లు, అధికారులు, రాజకీయ పార్టీల నేతలు తమ ఆనందాలను పదిమందితో పంచుకునేందుకు సిద్ధమౌతున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో పురవీధులు, జిల్లా ప్రధాన కార్యాలయాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## మూడు దశాబ్దాల కలయిక

- **రూ.2లక్షల వ్యయంతో గార్డెన్‌లో నెట్ హౌస్‌కు హామీ**
- **జడ్చర్ల బీఆర్ఆర్ కళాశాల విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**

**జడ్చర్ల జూన్1, ప్రభాతవార్త:** జడ్చర్లలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1993-96 బ్యాచ్ బీఎస్సీ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు 30 వ సంతాల తరువాత కళాశాలలోని అలుమ్నిఅసోసియేషన్ హాల్‌లో సమావేశం ఏర్పాటుచేసుకున్నారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు బాగోగులు తెలుసుకు న్నారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించిన పూర్వ విద్యార్థులు కళాశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించి గార్డెన్ సమన్వయకర్త డాక్టర్ సదాశివయ్య గారిని అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. గార్డెన్ కు అవసరమైన నెట్ హౌస్ ఏర్పాటు గురించి వారు అడగగా స్పందించిన పూర్వవిద్యార్థులు సుమారు రెండు లక్షల వ్యయంతో ప్రత్యేకంగా ఒక నెట్‌హౌస్‌ను స్వయంగా తామే నిర్మించి ఇస్తామని చెప్పారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి అనుమతినిచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్యకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గార్డెన్ ను అద్భుతంగా తీర్చిదిద్దిన డా. సదాశివయ్యను ఇటీవల జీవవైవిధ్య పరిరక్షణ అవార్డ్ పొందిన రమాదేవిని శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో మొక్క నాటి నీరుపోశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థుల సమన్వయకర్తలు భాస్కర్ యలకంటి, డాక్టర్ సరయు భరత్ గౌడ్, పంద్ర ప్రగడ వెంకటేశ్వరరావు, రత్నశేఖర్ కల్వోజు, మేడిశెట్టి శ్రీనివాసులు, వడిత్యావత్ సర్దార్‌నాయక్, చింతకాయల నాగరాజు, నాగిరెడ్డి, నాగేందర్, లక్ష్మి, స్వరూప, నీలిమ, ఇందుమతి, ఉమాదేవి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం తరుగు మిల్లర్లు మన ప్రభుత్వంలోనే తీస్తున్నారు

**మంత్రి జూపల్లి కృష్ణారావుతో కార్యకర్తలు రైతుల ఆవేదన**


రైతులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, జూన్ 1,ప్రభాతవార్త;** వరి ధాన్యం కొనుగోలులో రైతుల నుండి మిల్లర్లు తరుగు మన ప్రభుత్వంలోనే తీస్తున్నారు. అని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు కార్యకర్త లు రైతు లు మొరపెట్టుకున్నారు. ఆదివారం నాడు వీపనగండ్ల మండలంలోని పుల్గర్ జర్ల గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన ఆయనతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వము రైతులకు ఇచ్చినటువంటి వాగ్దానాలు రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతులకు రైతుబంధు తదితర సమస్యలను పరిష్కరించడం లేదు అని ఆయనతో అన్నారు. దీనితో ఆయన స్పందిస్తూ గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉండవో మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని అది చేయకపోగా రెండవసారి అధికారంలోకి వచ్చినప్పుడు ఇచ్చిన హామీని నాలుగు విడతలుగా రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఏ ఒక్క రైతుకు సరిగ్గా రుణమాఫీ చేయలేదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలు ఏవైతే ఉన్నావో వాటిని నెరవేర్చక పోగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆయన విమర్శించారు. ఈయన వెంట చిన్నారెడ్డి, ధనుంజయుడు, రైతులు ఉన్నారు.

## ఎంపీ మల్లురవికి ఘన స్వాగతం పలికిన జితేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ జూన్2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిని అధిష్ఠానం ఇటీవల నియమించింది. 70మందితో కూడిన పలు కమిటీలను ఏఐసీసీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో డాక్టర్ మల్లు రవి ఢిల్లీలో ఈ కార్యక్రమానికి హాజరై ఆదివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి తదితరులు డాక్టర్ మల్లురవిని కలుసుకొని స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా. 22 మందితో రాజకీయ వ్యవహారాల కమిటీని.. 15 మందితో సలహా కమిటీ, ఏడుగురితో డీలిమిటేషన్ కమిటీ, 16 మందితో సంవిధాన్ బచావో ప్రోగ్రాం కమిటీ, ఆరుగురితో క్రమశిక్షణ కమిటీని నియమించారు. ఈ కమిటీలు తక్షణమే అమల్లోకి వస్తాయని కేసీ వేణుగోపాల్ తన ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ వ్యవహారాల కమిటీలో ఉమ్మడి జిల్లాకు చెందిన వంశీచంద్ రెడ్డి ఉన్నారు. ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల ప్రధాన బాధ్యులు ఉంటారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మంత్రులు వ్యవహరించనున్నారు. డీలిమిటేషన్ కమిటీలో చల్లా వంశీ చంద్ రెడ్డి, గద్వాల విజయలక్ష్మి, సంవిధాన్ బచావో ప్రోగ్రాం కమిటీలో వీర్లపల్లి శంకర్, క్రమశిక్షణ కమిటీలో ఎంపీ మల్లు రవి (చైర్మన్)చోటు దక్కింది. ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ సభలు నిషేధం**

**వనపర్తి క్రైమ్, జూన్ 1 ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా ..నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, జూన్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

## నేడు ప్రజావాణి రద్దు

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్ జూన్ 2, ప్రభాతవార్త:** సోమవారం జూన్ 2న నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమం రద్దు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం జూన్ 2వ తేదీ న రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2 న తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు కార్యక్రమం నిర్వహిస్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

**ఉత్తమ పురస్కారాలకు**

## ఎంపికైన పోలీస్ సిబ్బంది

**గద్వాల, జూన్ 1,ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జూన్2ను పురస్కరించుకొని 2025సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం పోలీస్‌శాఖలోని వివిధ విభాగాలలో పోలీస్‌విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉత్తమ, కఠిన, సేవ పతకాలకు ఎంపిక చేయడం జరిగింది. జోగుళాంబ గద్వాల్ జిల్లా నుండి వివిధ హోదాలో ఉన్న ఆధికారులు వారి విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవ, ఉత్తమ సేవ పతకానికి ఎంపిక అయినట్లు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు. ఉత్తమ సేవ పతకానికి ఎంపిక అయిన పోలీస్ అధికారులు... సీఐడి ఎస్సై టి. వెంకట్రాములు, టి. ఆంజనేయులు, ఏ పోలీస్ సాయుధ దళ కార్యాలయంలో ఏ ఆర్ ఎస్సైగా పనిచేస్తున్న టి. ఆంజినేయులు ఎంపికయ్యారు. సేవ పతకానికి ఎంపిక అయిన పోలీస్ అధికారులు... ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఆర్. రాజవర్ధన్ రెడ్డి, ఆలంపూర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న టి. అమర్నాథ్ రెడ్డి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా నుండి ఉత్తమ సేవ , సేవ పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు అభినందనలు తెలియజేశారు. విది నిర్వహణను బాధ్యతా తో నిర్వహించిన వారికి డిపార్ట్మెంట్ లో తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని, జిల్లా పోలీస్ యంత్రాంగం అంత కూడా తమ విధులను భాధ్యతగా నిర్వర్తించి మరింతగా ప్రజల మన్ననలు పొందుతారని ఆకాంక్షించారు.

## యువత స్వయం ఉపాధికి రాజీవ్ యువశక్తి పథకం అమలు

**ఉమ్మడి మండలంలో 2044**

**రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు**

**50 వేల నుండి 1 లక్ష వరకు 120 దరఖాస్తులు**

**బ్యాంకర్ల నుండి ఎంపీడీవోలకు**

**చేరని దరఖాస్తుదారుల సివిల్ స్కోర్**

**జూన్ 2న 50వేల నుండి లక్ష వరకు యూనిట్ల మంజూరు**

**పత్రాల పంపిణీకి ప్రభుత్వం సిద్ధం**

**ఇటిక్యాల, జూన్1 ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు అలాగే యువత, మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకుని జీవనోపాధి సాగిస్తున్న వారికి ఇంకా మెరుగైన జీవనోపాధిని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కోసం నిరుద్యోగులు నుండి 50 వేల నుండి 4 లక్షల రూపాయల వరకు యూనిట్లు ఉండగా ఆన్లైన్లో ఉమ్మడి మండలంలోని 29 గ్రామపంచాయతీలు నాలుగు బ్యాంకుల లింకేజి గ్రామాల దరఖాస్తుదారులు మొత్తం 2044 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఇందులో ఇటిక్యాల మండలంలో 50వేల రుణానికి 28 లక్ష రుణానికి 24 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్ శాఖల ద్వారా నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకున్నట్లు ఇటిక్యాల ఎంపీడీవోలు మహమ్మద్ అజార్ మోహియుద్దీన్, ఎర్రవల్లి ఎంపీడీవో మహ్మాద్ సయ్యద్ ఖాన్ తెలిపారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా రాజీవ్ యువ వికాసం ద్వారా రూ. 50వేల నుండి లక్ష రూపాయల వరకు దరఖాస్తుల జాబితాను ఎంపీడీవోలు ఆయా శాఖలకు పంపినట్లు ఎంపీడీవోలు వివరించారు. అందులో భాగంగా ఇటిక్యాలలో 50 వేల రుణానికి 28 మంది, ఒక్క లక్ష రుణానికి 24 మంది, ఎర్రవల్లి మండలంలో 50వేల రుణానికి 46 మంది, 1 లక్ష రుణానికి 22 మంది దరఖాస్తులు చేసుకోగా వాటిని అధికారుల ఆదేశాల మేరకు ఆయా శాఖలకు పంపినట్లు ఎంపీడీవోలు తెలిపారు. ఈ సందర్భంగా జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 50 వేల నుండి ఒక్క లక్ష వరకు యూనిట్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయనుండగా ప్రభుత్వం అందులో ఇటిక్యాల ఉమ్మడి మండలం లబ్ధిదారుల జాబితా ఉంటుందో లేదో అధికారులకే అయోమయంగా ఉంది. అదేవిధంగా 2 లక్షల నుండి 4 లక్షల దాకా ఈనుట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన వారికి అందన్నుదా అధికార పార్టీ నేతలు సూచించిన లబ్ధిదారులకే పథకం అందనుందా నిరుద్యోగుల్లో అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోయింది. వాస్తవానికి పథకం మంజూరును ఇప్పటికే యువతకు నచ్చిన రంగాలలో యూనిట్లను నెలకొల్పుకొని జీవనోపాధి సాగిస్తున్న వారికి పథకం అమలు చేస్తే వారు ఇంకా మెరుగైన జీవనోపాధి కలుగుతుందని అలాంటి వారికి అధికారులు రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని నిరుద్యోగులు వాపోతున్నారు. అయితే ఇటిక్యాలలో సెంట్రల్ బ్యాంక్ నుండి బ్యాంకులో నెల రోజులుగా మేనేజర్ పోస్టు ఖాళీ అవడంతో 975 మంది దరఖాస్తుల సివిల్ స్కోర్‌ను పూర్తిచేసే అధికారులకు పంపిన దాఖలాలు లేవు. అలాగే ఎర్రవల్లి మండలంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు, యూనియన్ బ్యాంకుల లింకేజీ గ్రామాల నిరుద్యోగులు రాజీవ్ వికాసానికి దరఖాస్తులు చేసుకోగా 2 లక్షల నుండి 4 లక్షల యూనిట్ల వరకు లబ్ధిదారుల జాబితా ప్రకారం సివిల్ స్కోర్ ను పూర్తి చేసి వారి జాబితాను నేటికీ ఎంపిడిఓ లకు పంపలేదు. కానీ గ్రామాలలో ఇప్పటికే రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ యువత. మహిళలు పథకం మంజూరు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆశ్రయిస్తున్నారు. నిజానికి ఉమ్మడి మండలానికి యూనిట్ల కేటాయింపు ఎంత మేర ఉందో అధికారులకు ఆదేశాలు లేవని అలాగే దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు కూడా ఎప్పుడు నిర్వహిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. రాజీవ్ యువ వికాసం పథకం కోసం 50 వేల రుణానికి బ్యాంకు లోను లేకపోవడంతో వారికి ప్రభుత్వం రుణం మంజూరు చేస్తుంది. అలాగే 1 లక్ష రుణానికి 80 వేల రూపాయల సబ్సిడీ రాగా 20వేల రూపాయలను బ్యాంకులు లోన్లు ఇవ్వాల్సి ఉంటుంది. 2 లక్షల నుండి 4 లక్షల దాకా మంజూరుకు 60 శాతం సబ్సిడీ 40 శాతం బ్యాంకు లోన్లు ఇవ్వాల్సి ఉంటుంది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 ఆవిర్భావం సందర్భంగా 50వేల నుండి లక్ష రూపాయల వరకు ప్రభుత్వం యువ వికాసం యూనిట్ల మంజూరు పత్రాలను ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోగా విడతల వారీగా 2 లక్షల నుండి 4 లక్షల దాకా లబ్ధిదారులకు యూనిట్లను మంజూరు చేసే అవకాశం ఉంటుందని అధికారులు వివరిస్తున్నారు.